క్లుప్తంగా

గడప గడపకు బీజేపీ

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌ను దత్తత పేరుతో ఓట్లు దండుకొని అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిన ఘనత ఈ బీఆర్ఎస్ పార్టీ నాయకులదేనని బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్ అన్నారు. గురువారం గడప గడపకు బీజేపీలో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్ విలేజ్, నందమూరినగర్‌లలో ఆయన పర్యటించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి దత్తత తీసుకున్న డివిజన్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జానకీరామరాజు, డివిజన్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, నాయకులు అరుణ్‌కుమార్, వేణుగోపాల్ యాదవ్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్ ప్రధాన రోడ్డు సమీపంలో పారుతున్న మురుగు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్ ప్రధాన రోడ్డులో డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ షఫియుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. నర్సింహయాదవ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు గురువారం బీ–బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, టీపీసీసీ సభ్యుడు సత్యం శ్రీరంగంతో కలిసి ఆయన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీ సయ్యద్‌మిస్బా, నాయకులు తూము సంతోష్‌కుమార్, బి.సత్యనారాయణగౌడ్, ఎస్‌కే జావెద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్

ఓల్డ్ బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కందుల రవికుమార్‌ను గురువారం ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, చందుయాదవ్, రాజేశ్వరీతో కలసి ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌తో కలసి నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని కార్పొరేటర్, నాయకులు పరిశీలించారు.


రోడ్డు పక్కన కూరగాయలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలి



తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సత్యనారాయణ, అశోక్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి అంజయ్యనగర్ రిటైల్ కూరగాయల మార్కెట్ ఎదుట కొందరు రోడ్డు పక్కన కూరగాయలను పెట్టి అమ్ముతున్నారు. దీంతో ట్రాఫిక్ జామ్ అవుతోందని మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ గురువారం సాయంత్రం తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా లాఅండ్‌ఆర్డర్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్‌ను కలసి రోడ్డు పక్కన కూరగాయలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంసెట్‌లో గురు-1 అకాడమీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న సంస్థ డైరెక్టర్లు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని గురు–1 అకాడమీ విద్యార్థులు తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో సత్తాచాటారు. నలుగురు విద్యార్థులు 5 వేలలోపు ర్యాంక్‌లు, పదివేల లోపు 9 మంది ర్యాంకులు సాధించారని సంస్థ డైరెక్టర్లు రమేష్ నాయుడు, విజయభాస్కర్ తెలిపారు. దీనితో పాటు జెఈఈ మెయిన్స్‌లో 5 మంది విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.

బేక్ లోర్‌లో మోడల్స్ సందడి

సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని టాప్ మోడల్స్ గురువారం మాదాపూర్‌లోని బేక్ లోర్ వేదికగా సందడి చేశారు. ఈ సందర్భంగా వినూత్న రుచులను కోరుకునే నగరవాసుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన బేక్ లోర్‌లో టిరామీస్, విభిన్న రుచుల పిజ్జాలు, పేస్ట్రీస్ తదితర వెరైటీలు అందుబాటులో తీసుకువచ్చామని వ్యవస్థాపకులు మల్ల అలేఖ్య తెలిపారు. కార్యక్రమంలో సహ వ్యవస్థాపకులు యూసుఫ్, మల్ల విజయ ప్రసాద్, రాహుల్, మెహరీన్, రవీందర్, మల్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి







మూసాపేట డివిజన్ మోతీనగర్ ప్రధాన రోడ్డు సమీపంలో కొన్ని రోజుల నుంచి డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. రోడ్డంతా దుర్గంధంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. ఫిర్యాదు చేసిన మూడు రోజుల తర్వాత స్పందించటం లేదని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీ సమస్యతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీల నుంచి వ్యర్థాలను తొలగిస్తే ఈ సమస్య తలెత్తదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. – మోతీనగర్

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

• ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీ, హనుమాన్‌నగర్, ప్రగతినగర్, పాపిరెడ్డినగర్, ఆస్‌బెస్టాస్, పాపారాయుడునగర్ కాలనీల్లో చేపట్టే సీసీరోడ్డు నిర్మాణ పనులకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. మెరుగైన రవాణా సౌకర్యానికి కృషి చేస్తామని తెలిపారు.



పాపారాయుడు నగర్‌లో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

శిల్పారామంలో కూచిపూడి వర్క్‌షాప్

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న కూచిపూడి నృత్యం వర్క్‌షాప్ శనివారంతో ముగియనుంది. పద్మభూషణ్ వెంపటి చినసత్యం కుమార్తె చావలి బాలత్రిపురసుందరి నిర్వహిస్తున్న వర్క్‌షాపులో దాదాపు ముప్పైమంది కళాకారులు పాల్గొన్నారు. శిబిరంలో తాళం, లయ, జతులు, అభినయం తదితరాలపై మెళకువలను నేర్పిస్తున్నారు.



ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలి

• మెయింటెనెన్స్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ జగన్

మూసాపేట: మెయింటెనెన్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగిని గురువారం సత్కరించారు. మెయింటెనెన్స్ విభాగానికి చెందిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ జి. జగన్ కూకట్‌పల్లి డిపోలో ఉన్నటువంటి మెయింటెనెన్స్ విభాగాన్ని స్థానిక డిపో మేనేజర్ ఇసాక్‌తో కలిసి పరిశీలించారు. మెయింటెనెన్స్ విభాగంగా జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రవిశంకర్‌ను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలిసి పనిచేస్తేనే ఫలితం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెయింటెనెన్స్ విభాగానికి చెందిన సూపరింటెండెంట్ జైశ్రీరామ్, కూకట్‌పల్లి డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు పరిశ్రమకు పర్యావరణ, భౌగోళిక సవాళ్లు ఉన్నాయి

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఆపరేషన్స్) డైరెక్టర్ ఎన్‌వీకే. శ్రీనివాస్

రాయదుర్గం: దేశంలో బొగ్గు పరిశ్రమకు సామాజిక, పర్యావరణ, భౌగోళిక సవాళ్లు ఉన్నాయని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఆపరేషన్స్) డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో మైనింగ్ డివిజన్ ఆధ్వర్యంలో గురువారం చాణక్య సెమినార్ హాల్‌లో 'కీ ట్రెండ్స్ ఇన్ ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్, ఎన్విరాన్‌మెంట్ ఇన్ మైనింగ్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో అన్ని సమస్యలను అధిగమించేందుకు సంస్థ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సామాజిక అంచనాలను దృష్టిలో ఉంచుకొని సుస్థిరమైన మైనింగ్ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ శాస్త్రి మాట్లాడుతూ.. వనరుల భావనలకు వ్యర్థాల ప్రాముఖ్యత, పాడుబడిన గనులలో నీటి వనరులను సృష్టించడం, నిర్మాణ ప్రయోజనం కోసం వ్యర్థాల భారాన్ని ప్రాసెస్ చేసిన ఇసుకగా మార్చడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. 'ఎస్కీ' డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వర రావు మాట్లాడుతూ..గనుల మూసివేత ప్రణాళికలతో సహా మైనింగ్ కార్యకలాపాల సమయంలో, తరువాత పర్యావరణ ప్రభావాలను తగ్గించడానికి అన్ని చర్యలతో ప్రస్తుత జీవన ప్రమాణాలను కొనసాగిం దానికి మైనింగ్ ప్రాముఖ్యతను వివరించారు. గీతమ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి రామశాస్త్రి, ఎస్కీ మైనింగ్ డివిజన్ సలహాదారు డాక్టర్ ఎంఎస్ వెంకటరామయ్య, ఎస్కీ మైనింగ్ డివిజన్ హెడ్ కేజేఅమర్‌నాథ్ ప్రసంగించారు.



జాతీయ స్థాయి సదస్సులో పాల్గొన్న అతిథులు

ఆస్పత్రి వద్ద తాగొద్దన్నందుకు తాగుబోతుల హంగామా

• బీరుబాటిళ్లు, రాళ్లతో ఆస్పత్రి అద్దాలు పగులగొట్టిన వైనం
• సెక్యూరిటీ గార్డు, డ్యూటీ నర్సుకు గాయాలు

కూకట్‌పల్లి: ఆస్పత్రి సమీపంలో మద్యం తాగొద్దు అన్నందుకు తాగుబోతులు ఆస్పత్రిపై దాడికి దిగారు. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నం.2లోని ఎస్ఎస్ఆర్ ఆస్పత్రి వద్ద ఉన్న ఖాళీ స్థలం వద్ద మందుబాబులు నిత్యం మద్యం సేవిస్తుంటారు. గత రాత్రి కొంతమంది యువకుల మద్య సేవిస్తుండగా ఆస్పత్రి వద్ద డ్యూటీలో ఉన్న సెక్యురిటీ గార్డ్, నర్సు వారిని అక్కడి నుంచి వెళ్లిపోవాల్సిందిగా కోరారు. దీంతో కోపోద్రిక్తులైన యువకులు బీర్‌బాటిళ్ల, రాళ్లతో ఆస్పత్రి అద్దాలు ధ్వంసం చేసి అక్కడే ఉన్న సెక్యూరిటీ, గార్డు, నర్సుపై దాడి చేశారు. ఈ ఘటనలో వారికి తల, చేతులపై గాయాలయ్యాయి. ఈ మేరకు ఆస్పత్రి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గాయాల పాలైన సెక్యూరిటీ గార్డు, స్టాఫ్ నర్సు

మనూ'లో మీట్ ది ఆథర్

రాయదుర్గం: మనూలో యూనివర్శిటీ లిటరరీ క్లబ్ (యూఎల్‌సీ) ఆధ్వర్యంలో గురువారం 'మీట్ ది ఆథర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ జేఎన్‌యూ ప్రొఫెసర్ హరీష్ నారంగ్, 'మనూ' కల్చరల్ యాక్టివిటీ సెంటర్ చైర్మన్ సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు రచయితల గురించి అడిగిన పలు ప్రశ్నలకు వక్తలు సమాధానలిచ్చారు.

పుస్తకావిష్కరణ

రాయదుర్గం: అనువాదానికి భారతదేశం సరైన ప్రదేశమని జామియా మిలియా ఇస్లామియా ప్రొఫెసర్ అనిసుర్‌రహ్మాన్ గురువారం పేర్కొన్నారు. మనూ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల పాటు సాగే అంతర్జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భాషా, సాంస్కృతిక వైవిధ్యం కారణంగా భారతదేశం అనువాదం, తులనాత్మక అధ్యయనాలకు సరైన ప్రదేశంగా చెప్పవచ్చన్నారు. వీసీ ప్రొఫెసర్ ఐనుల్ హసన్ మాట్లాడుతూ మూలాధార సంస్కృతి యొక్క అనుభవాన్ని వివరించారు.అనంతరం హిందీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ దొడ్డా శేషబాబు 'మై దేఖ్ రహా హూన్' పేరిట అనువదించిన పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు.

కల్వకుర్తిలో అదృశ్యం.. కొంపల్లిలో ప్రత్యక్షం

కుత్బుల్లాపూర్: అదృశ్యమైన యువతిని పేట్‌బషీరాబాద్ పోలీసులు సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన షన్ను (16)మూడు రోజుల క్రితం అదృశ్యమైంది. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన కల్వకుర్తి పోలీసులు మిగతా పోలీస్‌స్టేషన్లకు యువతి ఫోటోను పంపారు. ఈ క్రమంలో అనుమానాస్పంగా తచ్చాడుతున్న సదరు యువతిని పేట్‌బషీరాబాద్ పోలీసులు గుర్తించి యువతి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. గురువారం యువతి షన్నును ఆమె సోదరి హసీనాకు అప్పగించారు. కాగా కల్వకుర్తిలో అదృశ్యమైన యువతి కొంపల్లికి ఎలా వచ్చిందన్న విషయాలు తెలియరాలేదు.

కార్పొరేటర్ల పర్యటన | సమస్యల పరిశీలన

నేరుగా సమస్యలు తెలుసుకుంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ గురువారం హరిజన బస్తీలో పర్యటించారు. అన్ని విభాగాల అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు లో ప్రెషర్‌తో తాగునీరు వస్తోందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. జలమండలి అధికారులు సమస్య ఉన్న ప్రాంతంలో పర్యటించి సమస్య పరిష్కారమయ్యే వరకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని కోరారు. పాదయాత్రలో భాగంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ అభివృద్ధి పనులను స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో నందు, సత్యనారాయణ, నగేష్, యాది కుమార్, చందు, సహదేవ్, బాబు, బస్తీ సంక్షమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



స్థానికుల నుంచి అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

ఇప్పటికే డివిజన్‌లో అన్ని సమస్యలను పరిష్కరించాం

• కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి కార్పొరేటర్ సబిహా బేగం అవగాహన కల్పించారు. గురువారం ఆమె అల్లాపూర్ డివిజన్‌లోని మెహబూబ్ ఫంక్షన్‌హాల్ నుంచి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. స్థానికులు ఆమె దృష్టికి సమస్యలను తీసుకొచ్చారు. వీలైనంత త్వరగా పనులను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, వీరారెడ్డి, పార్వతమ్మ, జ్ఞానేశ్వర్, అయూబ్, నజీర్, నూర్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్–1 వాటర్ ట్యాంకర్ ఎదురుగా రూ.20లక్షలు,

నిర్మాణ పనుల పరిశీలన

పాపమ్మ బస్తీ నుంచి చంద్రమ్మ కాలనీ వరకు రూ.12.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, బి. వెంకటేష్ గౌడ్, జనార్దన్, పోశెట్టిగౌడ్, వెంకటేష్, ఏఈ శ్రావణి, వర్కు ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేస్తాం

కార్పొరేటర్ శిరీష

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయనగర్, హబీబ్‌నగర్‌లలో అన్ని విభాగాల అధికారులతో గురువారం కార్పొరేటర్ శిరీష పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌గౌడ్, అరుణ శెట్టి, మున్నా, కృష్ణంరాజు, హరినాథ్, ధర్మారావు, అంజిగౌడ్ పాల్గొన్నారు.



మూసాపేట డివిజన్‌లో పర్యటిస్తున్న శిరీష

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్–1 వాటర్ ట్యాంకర్ ఎదురుగా రూ.20లక్షలు, పాపమ్మ బస్తీ నుంచి చంద్రమ్మ కాలనీ వరకు రూ.12.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, బి. వెంకటేష్ గౌడ్, జనార్దన్, పోశెట్టిగౌడ్, వెంకటేష్, ఏఈ శ్రావణి, వర్కు ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కొనుగోళ్లలో కొర్రీలు

ధాన్యం సేకరణ లక్ష్యం.. 30 వేల మెట్రిక్ టన్నులు!

- కొనుగోలు చేసిన ధాన్యం 4,438 మెట్రిక్ టన్నులే..
- గన్నీ బ్యాగుల కోసం రోడ్డెక్కితే.. 'తేమ' సాకు..
- రైతులకు డబ్బులు చెల్లింపుల్లో కూడా తాత్సర్యమే..
- చెల్లించాల్సింది రూ.9.14 కోట్లు.. చెల్లించింది రూ.1.46 కోట్లే..
- మిగతా రూ.7.47 కోట్ల కోసం రైతుల ఎదురు చూపులు

సాక్షి, మేడ్చల్ జిల్లా: ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. ధాన్యం సేకరణ కేంద్రాల్లో కొనుగోళ్లకు దిక్కులేని పరిస్థితి నెలకొనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యంగా అధికార యంత్రాంగం 12 ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించినా.. మంగళవారం నాటికి 896 మంది రైతుల నుంచి 4438.280 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. జిల్లాలో దాదాపు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేపట్టాల్సి ఉన్నా, తడిసిన ధాన్యం, తేమ, గన్నీ బ్యాగుల కొరత పేరుతో కొనుగోళ్లకు సహకార సంఘాలు కొర్రీలు పెడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆందోళన చేసినా పట్టదా..

మేడ్చల్ మండలంలోని పలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కోసం ధాన్యం రైతులు రోడ్డెక్కగా ఘట్‌కేసర్, శామీర్‌పేట మండలాల్లో ధాన్యం తడిసిందని, తేమ శాతం అధికంగా ఉందన్న పేరుతో కొనుగోళ్లు చేపట్టడం లేదని ఆందోళనకు దిగినా న్యాయం జరగని పరిస్థితి నెలకొందని రైతు సంఘాలు, విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తేమ సాకుతో కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని సహకార సంఘాలు కొనుగోలు చేయడం లేదని రైతులు లబోదిబోమంటున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించినా పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి సేకరణ కేంద్రానికి తీసుకువస్తేనే కొంటామని చెబుతున్నారని రైతులు వివరిస్తున్నారు. తేమ శాతం 17 కంటే ఎక్కువగా ఉన్నట్లయితే ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం సేకరణకు వీలుండదని జిల్లా పౌరసరఫరాల శాఖ పేర్కొంటోంది.

కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు ఎప్పుడిస్తారు..

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో యాసంగిలో రైతుల నుంచి 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 12 సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసిన జిల్లా పౌర సరఫరాల శాఖ, ఇప్పటి వరకు 4,438.280 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఖరీదు చేసింది. కొనుగోలు చేసిన ధాన్యం సొమ్ము చెల్లించడంలోనూ.. జాప్యం జరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తం సొమ్ము రూ.9.14 కోట్లు కాగా, ఇప్పటి వరకు రూ.1.46 కోట్లు మాత్రమే చెల్లించారు. మిగతా సొమ్ము రూ.7.47 కోట్ల కోసం సంబంధిత రైతులు ఎదురు చూస్తున్నారు.



ఏదులాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ధాన్యం సేకరణ కేంద్రాలివే..

మేడ్చల్ జిల్లాలో ప్రతాపసింగారం, ఏదులాబాద్, మాదారం, కేశవరం, లక్ష్మాపూర్, ఉద్దమర్రి, మేడ్చల్, డబుల్‌పూర్, పూడూరు, శామీర్‌పేట్, అలియాబాద్, కీసరలోని సేకరణ కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు.

ధాన్యం కొనకపోతే రైతులకు తీవ్ర నష్టం

ఘట్‌కేసర్: రంగు మారిన ధాన్యం కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఏదులాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ, మండల వ్యవసాయాధికారి బాసిత్‌తో కలిసి గురువారం సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని సీఎం హామీ ఇచ్చారని, అన్ని పరీక్షలు చేసిన తర్వాతే ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాలివ్వడం రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన అన్నదాతల సమస్యలు అటు ప్రభుత్వం, ఇటు అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు.